క్లుప్తంగా

నేడు ప్రజా వేదిక

కొండపి: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం ప్రాంగణంలో సామాజిక తనిఖీ కార్యక్రమంపై ప్రజా వేదిక నిర్వహిస్తామని ఎంపీడీవో రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. తనిఖీల్లో గుర్తించిన అంశాలపై ప్రజావేదిక నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

ఎయిర్ వాల్వ్‌లో పడి గేదె మృతి

హనుమంతునిపాడు: సాగర్ తాగు నీరు జలాల పైపు లైన్ల ఎయిర్ వాల్వ్‌లో గేదె పడి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల కేంద్రం హనుమంతునిపాడు వెలుగు కార్యాలయం ముందు రోడ్డు పక్కన జరిగింది. ఈ గేదె గ్రామానికి చెందిన గంటా నారాయణరెడ్డిది. ఎయిర్ వాల్వులకు మూతలు లేక పోవడంతో మూగ జీవాలు అందులో పడి మృతి చెందుతున్నాయని పశు పోషకులు ఆవేదన చెందుతున్నారు. హనుమంతునిపాడు మండల కేంద్రం వెలుగు కార్యాలయం ముందు కొండారెడ్డిపల్లి, హనుమంతునిపాడు రోడ్డు పక్కనే చందావరం ప్రాజెక్టు సాగర్ తాగు నీరు జలాల పైపు లైన్లు ఉన్నాయి. వెంటనే వీటికి ఉన్న వాల్వులకు మూతలు ఏర్పాటు చేయాల్సి ఉంది.

ఇంటింటికీ వైద్యం

వలేటివారిపాలెం: మండలంలోని శాఖవరం గ్రామంలో ఇంటింటికీ వైద్యం కార్యక్రమం వలేటివారిపాలెం వైద్యాధికారి డాక్టర్ మణిదీపిక శుక్రవారం ఏర్పాటు చేశారు. 30 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గ్రామంలో వృద్ధులకు, వికలాంగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ చలి కాలం ప్రభావం వలన ప్రజలకు సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటివి వచ్చినప్పుడు రెండు రోజుల్లో తగ్గకుంటే దగ్గర ఉన్న ఆసుపత్రిలో చూయించుకోవాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు తప్పక అందుబాటులో ఉండాలన్నారు. ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనధికార బ్యారన్లపై చర్యలు

కందుకూరు: స్థానిక 26వ పొగాకు వేలం కేంద్రం నిర్వాహణాధికారి ఎం.కిరణ్ ఆధ్వర్యంలో అనధికార బ్యారన్ నిర్మాణాలపై చర్యలు చేపట్టారు. వేలం కేంద్రం పరిధిలోని పొన్నలూరు, కందుకూరు, జరుగుమల్లి, సింగరాయకొండ మండలాల తహసీల్దార్ కార్యాలయాను శుక్రవారం సందర్శించారు. 2024–2025 సంవత్సర కాలంలో పొగాకు రైతులు చేపట్టిన అనాధికార బ్యారన్ల జాబితాలను తహసీల్దార్లకు, పంచాయతీ సెక్రటరీ, వీఆర్వోలకు సమర్పించి పొగాకు బోర్డు వారు అనాధికార బ్యారన్ నిర్మాణాలపై చేపడుతున్న చర్యలను వివరించారు. పొగాకు బోర్డు వారు ఆ నిర్మాణాలను నిలువరించేందుకు జారీ చేసిన నోటీసును, జరిమానాల కాపీలను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ నియమావళిని అనుసరించి అక్రమ బ్యారన్ నిర్మాణాలను నిలువరించే దిశగా తగు చర్యలు చేపట్టాలన్నారు.

నాణ్యతకు తూట్లు.. ప్రజలకు పాట్లు


రోడ్డు మార్జిన్‌కు పోసిన చెత్త


చెత్తతో చదును చేసిన సిమెంటు రోడ్డు

- రోడ్డు నిర్మాణ పనుల్లో అలసత్వం
- మార్జిన్లలో చెత్తతోలిన కాంట్రాక్టర్
- పట్టించుకోని అధికారులు

ఉలవపాడు: సిమెంటు రోడ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్లు కక్కుర్తి పడుతున్నారు. తమకు నచ్చిన విధంగా నాసిరకం పనులు చేస్తూ ప్రజాధనం లూటీ చేస్తున్నారు. దీని గురించి పంచాయతీరాజ్ అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తుండటంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తున్నారు. అంచనాలు ఒకలా ఉంటే పనులు మాత్రం మరోలా ఉంటున్నాయి. మండల కేంద్రమైన ఉలవపాడులోని వరదాయమ్మ నగర్‌లో 30 లక్షల రూపాయల నిధులతో సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఈ రోడ్డు నిర్మించారు. కానీ నాసిరకం మెటీరియల్ వాడుతున్నారు. రోడ్డు నిర్మాణం తరువాత రోడ్డు మార్జిన్‌లకు గ్రావెల్ కానీ మంచి మట్టి కానీ తోలాలి. దానిని చదును చేసి వాహన రాకపోకలకు అంతరాయం లేకుండా.. రోడ్డు పగుళ్ల ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కానీ తమను అడిగేవారు లేరు అనుకున్నారేమో గానీ సదరు కాంట్రాక్టర్ ఏకంగా రోడ్డు పైన పడవేసిన చెత్తను మార్జిన్‌కు ఉపయోగించారు. ఈ మట్టిలో పాత ప్లాస్టిక్ కవర్లు, రాళ్లు కూడా ఉన్నాయి. డ్రైనేజీల నుంచి, రోడ్ల మీద పడిన చెత్తతో పాటు పాత గృహాలు పడవేసినప్పుడు వచ్చే డస్ట్‌లో ఉండే చెత్తను తీసుకువచ్చి ఏకంగా మార్జిన్ బరమ్ నిర్మించారు. ఇంత జరుగుతున్నా పంచాయతీ అధికారులు కనీసం ఈ రోడ్డు పరిశీలించలేదు. ఈ చెత్తతోనే మార్జిన్‌ను చదును చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రావెల్ కానీ, మంచి మట్టి కానీ, భూమి నుంచి తీసిన మట్టిని వాడాల్సి ఉండగా మొత్తం చెత్తాచెదారంతో ముంచెత్తారు. ఈ విషయమై పంచాయతీ రాజ్ ఏఈ రమణమూర్తి వివరణ కోరగా వెంటనే పరిశీలించి చెత్తను తొలగిస్తామని తెలిపారు.

బూచేపల్లిని కలిసిన దద్దాల


బూచేపల్లిని కలిసిన దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డిని, జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మను పార్టీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ శుక్రవారం మర్యాద పూర్వకంగా తిరుపతిలో కలిశారు. నియోజకవర్గ రాజకీయ పరిస్థితి, పలు అంశాల గురించి చర్చించారు. నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సబ్సిడీ యంత్రాలు అందుబాటులో ఉంచాలి


యంత్రాలను పరిశీలిస్తున్న గిద్దలూరు ఏడీఏ బాలాజీ నాయక్, అధికారులు

పీసీపల్లి: గత సంవత్సరం రైతులకు ఇచ్చిన సబ్సిడీ యంత్ర పరికరాలు రైతులకు అందుబాటులో ఉంచాలని గిద్దలూరు ఏడీఏ బాలాజీ నాయక్ అన్నారు. శుక్రవారం మాట్లాడుతూ రైతులకు నిర్ణయించిన ధరలకు విక్రయించాలని తెలిపారు. పీసీ పల్లి వ్యవసాయ అధికారి కె. ప్రకాష్ రావు మాట్లాడుతూ ఇన్సూరెన్స్ అందేలా చూస్తామన్నారు. ఏఈఓ పుల్లయ్య, వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

ఎంఆర్‌పీకే ఎరువులు విక్రయించండి


రికార్డులు తనిఖీ చేస్తున్న కన్నయ్య

కందుకూరు రూరల్: ఎరువులను.. ఎంఆర్‌పీ ధరలకే విక్రయించాలని నెల్లూరు జిల్లా భూసార పరీక్ష సహాయ వ్యవసాయ సంచాలకులు కె.కన్నయ్య అన్నారు. కందుకూరు పట్టణంలోని అన్ని ప్రైవేటు ఎరువులు షాపులను మండల వ్యవసాయాధికారి వి.రాము ఆధ్వర్యంలో శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నయ్య మాట్లాడుతూ నిల్వ ఉన్న యూరియా, డీఏపీ ఇతర ఎరువులు ఈ పాస్‌మిషన్‌లోని స్టాక్, గోడౌన్‌లోని స్టాక్ పరిశీలించాలన్నారు. ప్రైవేటు డీలర్లు అంతా షాపుల ముందు డీలర్ షాపు పేరు, లైసెన్స్ నంబర్, అడ్రస్ బోర్డు చూపించాలన్నారు. తప్పని సరిగా మీ లైసెన్స్‌లో ఎరువులను సరఫరా చేసే కంపెనీల ఉత్పత్తులను ఫారం ఓ ద్వారా పొందుపర్చుకోవాలన్నారు. ఎరువులు ఎంఆర్‌పీ రేట్లకు మాత్రమే విక్రయించాలని, రైతుకు రశీదు ఇవ్వాలని, నోటీసు బోర్డులో అమ్మకపు రేట్లు, నిల్వ చూపించాలని, బిల్‌బుక్‌లో రైతు సంతకం, డీలరు సంతకం ఉండాలన్నారు. పాస్ పుస్తకంలో రైతు విస్తీర్ణం బట్టి, బయోమెట్రిక్ ఆధారంగా వేలిముంద్ర వేసుకొని ఎరువులను పంపిణీ చేయాలన్నారు. లేదంటే అట్టి వారిపై ఎరువుల చట్టం 1985 ప్రకారం తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఎలక్ట్రానిక్ మిషన్ ద్వారా నిల్వ ఉన్న ఎరువులను పరిశీలించారు. అలాగే పురుగు మందుల డీలరుల లైసెన్స్, కంపెనీ ఉత్పత్తి చేసే పీసీ ఫారంలను పరిశీలించారు. వ్యవసాయాధికారికి ఫిర్యాదు చేసి తగు సూచనలు, సలహాలు తీసుకోవాలన్నారు.

పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు


ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న సీఐ సోమశేఖర్, ఎస్సై ప్రేమ్ కుమార్

కొండపి: ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని కొండపి సీఐ జి.సోమశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని సూచించారు. కొండపి ఎస్సై ప్రేమ్ కుమార్, ఏఎస్సై అంకారావు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణంలో విస్తరణ పనులు ప్రారంభం


పట్టణంలో జరుగుతున్న విస్తరణ పనులు

కనిగిరి రూరల్: పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు మున్సిపల్ అధికారులు ప్రారంభించారు. కమిషనర్ డానియేల్ జోసఫ్ ఆధ్వర్యంలో టీపీఎస్ స్వర్ణ కుమార్ శుక్రవారం పోలీస్ బందోబస్తుతో పట్టణంలోని ఎమ్మెస్సార్ రోడ్డు నుంచి శ్రీనివాస థియేటర్ వరకు విస్తరణ పనులు చేశారు. కాలువలపై అక్రమణలను, కట్టడాలను పొక్లెయిన్‌తో తొలగించారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి, రోడ్లను విశాలంగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ అధికారులు వెల్లడించారు.

నిమ్మ రైతుకు ఊరట


మండల కేంద్రంలో వ్యాపారస్తుల వద్దకు వచ్చిన నిమ్మ కాయలు


హనుమంతునిపాడులో నిమ్మ తోట

హనుమంతునిపాడు: పెరిగిన నిమ్మ ధర రైతన్నకు కాస్త ఊరట వచ్చింది. నిమ్మ కాయకు ఆది నుంచి ధర పెరిగిందే లేదు. దీంతో నిమ్మ సాగు రైతులు , కౌలు రౌతులు నష్టాలతోనూ నడుపుకొస్తున్నారు. ధరలు లేక పోయినా తోటలు దెబ్బతిన కుండా వచ్చిన కాయను కోసి వ్యాపారులు అడిగి ధరకే విక్రయించి వెళ్లాల్సి వస్తోంది. కోత, కూలీలకు, ఆటో బాడులకు వస్తే చాలని రైతులు అంటున్నారు. ప్రకాశంలో జిల్లాలోనే నిమ్మ సాగుకు హనుమంతునిపాడు ప్రథమ స్థానం ఉంది. ముదురు, లేత తోటలు 2500 ఎకరాల్లో సాగవుతోంది. గత నెల వరకు కిలో నిమ్మ కాయ కిలో రూ. 10 నుంచి రూ. 15 పలకలేదు. కానీ నేడు కిలో రూ. 30 నుంచి రూ. 35 వరకు పలుకుతోంది. ఈ ఏడాది వర్షాలు కాస్త అను కూలించడంతో నిమ్మ కాపు అనుకున్న దాని కంటే ఎక్కు కాపు వచ్చినట్లు చెప్తున్నారు. కోతలు బాగుండటంతో కనిగిరి మార్కెట్‌కు ఆటోలు తరలివెళుతున్నాయి.

గణపతికి పంచామృతాభిషేకం


గణపతికి ప్రత్యేక పూజలు

కనిగిరి రూరల్: స్థానిక కేటీఆర్ టెక్నోస్కూల్ ఆవరణలో గల శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. సంకట హర చతుర్థి సందర్భంగా గణపతి స్వామికి పంచామృతాభిషేకం నిర్వహించారు. శింగరాజు మాలకొండేశ్వరరావు, ఉప్పాల నరసింహారావు, రామిరెడ్డి, పైడిమర్రి ఫణికుమార్ పాల్గొన్నారు.

చోరీ కేసులో 14 రోజుల రిమాండ్

పామూరు: మండల కేంద్రమైన పామూరులో రెండు దేవస్థానాల్లో చోరీకి పాల్పడ్డ యువకునికి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై టి.కిషోర్ బాబు శుక్రవారం తెలిపారు. పామూరులోని తూర్పువీధిలోని శ్రీకోదండరామస్వామి ఆలయంలో, విరాట్‌నగర్‌లోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో ఈనెల 9వ తేదీన హుండీలను పగులగొట్టి అందులో భక్తులు వేసిన కానుకల నగదును దొంగిలించాడు. సీఐ భీమానాయక్ ఆదేశాలతో దర్యాప్తు చేస్తుండగా శుక్రవారం నిందితుడైన.. నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం కొండ్రాజుపాలెం గ్రామానికి చెందిన అల్లూ బాలక్రిష్ణ పామూరులోని ఆర్టీసీ బస్టాండ్‌వద్ద సంచరిస్తుండగా గుర్తించిన పోలీసులు అరెస్ట్ చేశారు. రూ. 18790 నగదును స్వాధీనం చేసుకున్నారు. కనిగిరి జేఎఫ్‌సీఎం కోర్టులో హాజరుపరచగా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించి.. దర్శి సబ్‌జైలుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.



పీసీపల్లి: పొలం పిలుస్తోంది నిర్వహిస్తున్న అధికారులు



సీఎస్‌పురం: తెగుళ్ల నివారణపై రైతులకు వివరిస్తున్న ఏఓ సంపత్‌కుమార్

ఎరువుల వాడకంతో మంచి దిగుబడి

పీసీపల్లి: కంది పంటలో ఎరువులు పిచికారీ చేస్తే పూత, పిందె పెడుతుందని వ్యవసాయ అధికారి ప్రకాష్ రావు అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం చింతకుంపల్లెలో శుక్రవారం నిర్వహించారు. ఏఈ పుల్లయ్య, వీ ఏఏ రసూల్, రైతులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): రైతులు తాము సాగుచేసిన ప్రతి పంటను విధిగా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాదికారి బి.సంపత్‌కుమార్ అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం శుక్రవారం కోవిలంపాడు, నల్లమడుగుల గ్రామాల్లో నిర్వహించారు. ఉద్యానవన శాఖాధికారి కె.కుసుమ పథకాలు, రాయితీలు వివరించారు. ఏఈఓ పి.శ్రీనివాసులు, వీఏఏ హరీష్, రైతులు పాల్గొన్నారు.

పామూరు: రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకంపై దృష్టి సారించాలని కనిగిరి ఏడీఏ ఇవీ రమణ అన్నారు. బలిజపాలెం రైతుసేవా కేంద్రం పరిధిలోని బలిజపాలెం, కోడిగుంపల గ్రామాల్లో శుక్రవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వీఏఏ శివాని, సుబ్బారావు, రైతులు పాల్గొన్నారు.

కొండపి: పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం నేతివారిపాలెం, కట్టవారిపాలెంలో కంది, మిరప పంటలను పరిశీలించారు. వ్యవసాయ సహాయకులు శ్రీనివాసరావు, వెంకటనారాయణ పాల్గొన్నారు.

మర్రిపూడి: ఇ– కేవైసీ చేయించుకోవాలని వ్యవసాయాధికారి సీహెచ్ వెంకటేష్ సూచించారు. మండలంలోని కెల్లంపల్లి, అగ్రహారం గ్రామాల్లో రైతులకు పలు సూచనలు చేశారు. గ్రామ వ్యవసాయ సహాయకులు శర్మ, రైతులు పాల్గొన్నారు.


కోడిగుంపలలో మాట్లాడుతున్న ఏడీఏ


కొండపి: మిరప పంట పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి విజయ్ కుమార్



మర్రిపూడి: రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి వెంకటేష్

నూరుశాతం అక్షరాస్యత లక్ష్యం


పుస్తకాలు అందజేస్తున్న వెంకటరెడ్డి


కరదీపికలు అందిస్తున్న ఎంపీడీవో రామాంజనేయులు, ఏపీఎం గోపీనాథ్

హనుమంతునిపాడు: వయోజన విద్యా కేంద్రాలో నియయించిన వలంటర్లు, నిరక్షరాసులకు చదవడం, రాయడం నేరిప్పించాలని వయోజన కేంద్రాల సూపర్ వైజర్ ఎస్.వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మాట్లాడుతూ నూరు శాతం అక్షర జ్ఞానం కల్పించాలన్నారు. అనంతరం పుస్తకాలను పంపిణీ చేశారు. ఏపీఎం రజని, సీసీలు అశోక్, దానియేల్, తిలకమ్మ, సుజాత, తదితులు పాల్గొన్నారు.

కొండపి: ఉల్లాస్ వయోజన విద్యా కార్యక్రమం పై శుక్రవారం స్థానిక డీఆర్‌డీఏ–వెలుగు కార్యాలయంలో వీవోఏలకు, వలంటీర్ టీచర్లకు ఏపీఎం గోపీనాథ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి రామాంజనేయులు మాట్లాడుతూ 18 నుంచి 60 సంవత్సరాలు వయసు కలిగిన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, సీసీలు మల్లికార్జున, కృష్ణారెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

CHANGE OF SURNAME

I **Velpula Brahmaiah S/o Velpula Rosaiah** R/o D.No.8-120, Kandukur Road, Kanigiri, Prakasam District,
I have pass port bearing no. Z3642233 issued dt. 10-05-2016. un fortunatately in my pass port my, My Wife and my Father Surname metioned of Velupula
Henceforth to day onwards for all Records purpose my and family members Surname is known as **VELPULA** Only.